విశాఖపట్టణం
సోమవారం 20 జులై 2026

For a pure tomorrow..

జయ జయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక:177 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

# జమ్ముకశ్మీర్‌లో... 17 మంది మృతి

## పలువురు గల్లంతు

### వైష్ణోదేవి, శివ్‌ఖోరీ యాత్రలకూ తాత్కాలిక బ్రేక్

### జమ్ము కశ్మీర్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు

2





## మరో హామీ నెరవేర్చిన పవన్

### బల్లగరువులో రూ. కోటి విలువైన పనులు పూర్తి

### గ్రామాల అభివృద్ధే లక్ష్యమని స్పష్టీకరణ

(అమరావతి - జయజయహే)

బల్లగరువు పర్యటనలో ఇచ్చిన హామీని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారు. ఇటీవల బల్లగరువు పర్యటన సందర్భంగా గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని కార్యరూపంలోకి తీసుకొచ్చారు. ఉపాధి హామీ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ గ్రామంలో సుమారు కోటి రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులను పూర్తి చేయించారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, తాగునీటి వసతులు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులను పూర్తి చేయించారు. గ్రామంలోని చిన్నారులు, మహిళల విజ్ఞప్తి మేరకు రూ.55 లక్షల వ్యయంతో మూడు కొత్త అంగన్వాడీ భవనాలను నిర్మించారు. అలాగే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా బోరు ఏర్పాటు చేసి, నీటి సరఫరా కోసం పైప్‌లైన్లను నిర్మించారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణంతో రవాణా సౌకర్యాలు కూడా మెరుగుపడ్డాయి. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ..మిగతా 2లో


# భర్తలూ... బీ కేర్ ఫుల్..!

### ఆరు నెలల్లో 554 మంది భర్తలు మృతి... 322 హత్యలు.. 232 మంది ఆత్మహత్యలు

### అక్రమ సంబంధాలు, కుటుంబ కలహాలే కారణం.. ఏకం న్యాయ్ ఫౌండేషన్ సంచలన నివేదిక

***దేశంలో భర్తలపై జరుగుతున్న నేరాలకు సంబంధించి గురుగ్రామ్‌కు చెందిన ఎన్జీఓ ఏకం న్యాయ్ ఫౌండేషన్ విడుదల చేసిన తాజా నివేదిక చర్చనీయాంశమైంది. 2026 తొలి ఆరు నెలల్లో దేశవ్యాప్తంగా 554 మంది భర్తలు హత్యకు గురయ్యారని, ఆత్మహత్య చేసుకున్నారని సంస్థ వెల్లడించింది. వీరిలో 322 మంది హత్యకు గురవగా, 232 మంది వివాహ బంధంలో నెలకొన్న సమస్యల కారణంగా ఆత్మహత్యలకు పాల్పడినట్లు పేర్కొంది. ఈ గణాంకాలు మీడియా కథనాల ఆధారంగా సేకరించినవేనని.. అధికారిక ప్రభుత్వ డేటా కాదని స్పష్టం చేసింది. అయినప్పటికీ, పురుషులపై జరిగే గృహ హింస, హత్యలు సరైన స్థాయిలో నమోదు కావడం లేదని నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది.***

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)



ఏకం న్యాయ్ ఫౌండేషన్ నివేదిక ప్రకారం.. 2026 జనవరి నుంచి జూన్ వరకు భర్తల మరణాలకు సంబంధించి మొత్తం 554 కేసులు నమోదయ్యాయి. వీటిలో 322 మంది భర్తలు హత్యకు గురయ్యారు. ఈ 322 హత్యల్లో 194 కేసులు (60.2 శాతం) అక్రమ సంబంధాల కారణంగానే జరిగాయని నివేదిక పేర్కొంది. భర్తలు భార్యల అక్రమ సంబంధాలకు అడ్డుగా మారడంతో, ప్రియుడితో కలిసి కుట్ర పన్ని హత్య చేసిన ఘటనలు ఎక్కువగా ఉన్నట్లు పేర్కొంది. మిగిలిన కేసుల్లో కుటుంబ కలహాలు, ఆర్థిక వివాదాలు, కుటుంబ సభ్యుల కుట్రలు వంటి కారణాలు ..మిగతా 2లో

# అమల్లోకి కామన్ జోనింగ్




### భూ వినియోగం, పట్టణాభివృద్ధి క్రమబద్ధీకరణ

### జోన్ల వారీగా నెగెటివ్ - లిస్ట్ విధానం

### వ్యవసాయ భూముల్లో పరిశ్రమలకు ఓకే

(అమరావతి - జయజయహే)

రాష్ట్ర వ్యాప్తంగా భూ వినియోగం, పట్టణాభివృద్ధిని క్రమబద్ధీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే రకమైన, నిబంధనల ఆధారిత ఫ్రేమ్‌వర్క్‌ను ప్రవేశపెడుతూ కామన్ జోనింగ్ నిబంధనలు 2026ను నోటిఫై చేసింది. గతంలో 2025 అక్టోబర్ 22న మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ జారీ చేసిన జీవో నంబర్ 216 స్థానంలో ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈ కొత్త రూల్స్ రాష్ట్ర రాజధాని ప్రాంతం మినహా, మిగిలిన అన్ని ప్రాంతాల్లోని మాస్టర్ ప్లాన్లు, జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్లు, జనరల్ టౌన్ ప్లానింగ్ స్కీమ్‌లకు వర్తిస్తాయి. గతంలో ఉన్న అనేక రకాల జోనింగ్ ..మిగతా 2లో



# ఒమిక్రాన్ వేరియంట్..!

### పుణె ల్యాబ్‌లో నిర్ధారణ.. రాష్ట్రంలో 16 కోవిడ్ కేసులు

### భయపడాల్సిన పని లేదంటున్న వైద్యులు

### సమీక్షించిన వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

(అమరావతి - జయజయహే)

రాష్ట్రంలో విస్తరిస్తున్న కరోనా వైరస్ లో కొత్త వేరియంట్ వెలుగుచూసింది. రాష్ట్రంలో ఒమిక్రాన్ సబ్-వేరియంట్ అయిన 'ఆర్ ఎఫ్ .5' రకం బారిన పడిన నలుగురు బాధితులను గుర్తించినట్లు ఆరోగ్య శాఖ ..మిగతా 2లో

# తమ్మినేనిపై భూ కబ్జా కుట్ర కేసు

### ఫేక్ డెత్ సర్టిఫికేట్ తో భూమి హక్కులకు యత్నం

### శ్రీకాకుళం రూరల్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు

### ఏ6 గా మాజీ స్పీకర్ పై పోలీసుల దర్యాప్తు

(శ్రీకాకుళం - జయజయహే)

వైసీపీ నేత, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంతో పాటు ఆయన కుటుంబ సభ్యులపై భూ కబ్జా కుట్ర కేసు నమోదైంది. భూమి అసలు యజమాని బతికుండగానే, అతను చనిపోయినట్లు నకిలీ మరణ ధృవీకరణ పత్రాన్ని సృష్టించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ నకిలీ సర్టిఫికెట్ ఆధారంగా తప్పుడు వారసత్వ ధృవీకరణ పత్రాలను (ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్) రూపొందించి, ఆ భూమిపై అక్రమంగా హక్కులు పొందేందుకు ప్రయత్నించారని తేలింది. దీనిపై అసలు యజమాని కుటుంబ సభ్యులు ఇచ్చిన ..మిగతా 2లో



# 21న ఛలో వైసీపీ పంచదార్ల

### ఎంపీ సీఎం రమేశ్ మైనింగ్ దోపిడీ

### జనసేన ఎమ్మెల్యే విజయ్ కుమార్ అక్రమ తవ్వకాలు

### పంచదార్ల మైనింగ్ లీజులను రద్దు చేయాలి..

### నో మైనింగ్ జోన్ గా ప్రకటించాలి... ఇది రాజకీయ పోరాటం కాదు..

### ఆలయాన్ని, పవిత్రతను కాపాడే పోరాటం

### మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ స్పష్టీకరణ



(విశాఖపట్నం - జయజయహే)

అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలో అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రంగా భావించే పురాతన దివ్యక్షేత్రం ఉమా ధర్మలింగేశ్వర స్వామి వారి ఆలయం వెలసిన పంచదార్ల కొండపై కూటమి నేతలు సాగిస్తున్న అక్రమ మైనింగ్ ను వ్యతిరేకిస్తూ ఈ నెల 21న (మంగళవారం) ఛలో పంచదార్ల కార్యక్రమానికి పిలుపునిస్తున్నట్లు మాజీ మంత్రి, రీజనల్ కో ఆర్డినేటర్ గుడివాడ అమర్ నాథ్ వెల్లడించారు. విశాఖలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నేతలు కరణం ధర్మశ్రీ, బొడ్డేటి ప్రసాద్ లతో కలిసి అమర్ మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్ మాట్లాడుతూ, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, స్థానిక జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తమ ..మిగతా 2లో

## నటి జత్వానీ కేసులో

# సూపర్ ట్విస్ట్

### కాదంబరి జెత్వానినే బ్లాక్ మెయిలర్

### విద్యాసాగర్ కు సన్నిహిత ఫొటోలు చూపి బెదిరింపులు

### రూ. 1.32 కోట్లు వసూలు చేసినట్లు పక్కా ఆధారాలు

### చార్జిషీటులో స్పష్టంగా పేర్కొన్న సీఐడీ

### ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ లు సస్పెన్షన్

2



# వైస్సార్సీపీ నాయకుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కె.కె రాజు






**విశాఖపట్నం (జయ జయహే)**

విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వార్డు ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం సీనియర్ నాయకులు బొగ్గు శ్రీను ,48వార్డు అధ్యక్షులు దోప్ప శ్రీను ఆధ్వర్యంలో మురళీ నగర్, వైభవ్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం జగన్ 2.0 సూపర్ యాప్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అల్లు శంకరరావు,జిల్లా అనుబంధ విభాగం విభాగం అధ్యక్షులు నీలి రవి,కర్రీ రామారెడ్డి,మార్కెండేయులు,48వార్డు నాయకులు రాజాన గంగరాజు,సారిపిల్లి సంతోష్,భూలోక,పి.అప్పారావు,రుత్తల రాంబాబు,కండిపిల్లి శ్రీను,గెలాక్సీ శ్రీను,జాన్సన్,ఉష,భారతి,పార్వతి,వార్డు కమిటీ,బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన నీరుగారింది!

## ఆర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్

**రాజమహేంద్రవరం: జయ జయహే జూలై 19:**



ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమం "స్పందన" పి.జి.ఆర్.ఎస్. విభాగాలు తమ లక్ష్యాన్ని కోల్పోయి, కేవలం తప్పుడు నివేదికలకే పరిమితమవుతున్నాయని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆదివారం జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పాలనా యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కాకుండానే "పరిష్కరించబడింది" అని ఆన్లైన్లో తప్పుడు సమాచారంతో చేతులు దులుపుకుంటున్నారు. పోలీస్, రెవిన్యూ శాఖల్లో ఫిర్యాదుదారులను బెదిరించడం, వారి సంతకాలను ఫోర్జరీ చేసి ఫిర్యాదులను ఉపసంహరించుకున్నట్లు తప్పుడు నివేదికలు పంపడం అత్యంత దారుణం. పౌర సేవలు అందించాల్సిన అధికారులు, కొన్ని చోట్ల ఫిర్యాదులను లాభసాటి వ్యాపారంగా మార్చుకుంటున్నారని, బాధితులను నిరుత్సాహపరుస్తున్నారని ఆరోపించారు. పాలనా కాలుష్యాన్ని తొలగించి, స్పందన వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురాకపోతే, ప్రజలకు ప్రభుత్వ వ్యవస్థలపై ఉన్న నమ్మకం పూర్తిగా సన్నగిల్లుతుందని హెచ్చరించారు. ఈ సమావేశానికి అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించగా, సర్వశ్రీ సిమ్మా దుర్గారావు, దుడ్డే త్రినాద్, వర్ధనపు శరత్ కుమార్, దుడ్డే సురేష్, కాకర ప్రసాద్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, బసా సోనియా, మేకల కిరణ్, చల్లా సాంబశివరావు, దోషి నిషాంత్, నాగూరి అన్నపూర్ణ, కందివలస రమణ, చల్లా వంశీ, కందివలస హైమావతి, మాసా అప్పాయమ్మ, వాడపల్లి జ్యోతిష్, అడపా శేషగిరి, మట్టపర్తి తులసి, సింహాద్రి తిలక్, నున్న గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ ఆయా నియామకాలపై అనుమానాలు

## స్థానిక అర్హులను కాదని స్థానికేతరులకు ఉద్యోగాలా..?

**కొయ్యూరు: (జయ జయహే ) జూలై 20,**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలో నిర్వహించిన అంగన్వాడీ ఆయా పోస్టుల నియామక ప్రక్రియ తీవ్ర వివాదానికి దారితీసింది. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి స్థానిక అర్హులను పక్కనబెట్టి, స్థానికేతరురాలిని ఎంపిక చేశారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని బాధిత అభ్యర్థులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నడింపాలెం అంగన్వాడీ కేంద్రంలో ఆయా పోస్టు కోసం ఐదుగురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, స్థానికతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన నిబంధనలను అధికారులు విస్మరించారని ఆరోపణలు ఉన్నాయి. అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించిన స్థానిక అభ్యర్థులను పక్కనబెట్టి, అర్హతలపై సందేహాలు ఉన్న స్థానికేతరురాలికి నియామక ఉత్తర్వులు ఇవ్వడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై స్పందించిన నలుగురు బాధిత అభ్యర్థులు ఐసీడీఎస్ సీడీపీఓ దేవమణిని కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. నియామక ప్రక్రియలో సమర్పించిన ధ్రువపత్రాలు, స్థానికత ఆధారాలు, ఎంపికకు అనుసరించిన ప్రమాణాలన్నింటినీ పూర్తిగా పరిశీలించాలని వారు కోరారు. ఈ మొత్తం ప్రక్రియపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారుల పాత్రపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, ఐసీడీఎస్ ఉన్నతాధికారులు ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసి నియామక ప్రక్రియను పూర్తిగా పరిశీలించాలని, అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అర్హులైన స్థానికులకు న్యాయం చేయాలని బాధితులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నియామక ప్రక్రియలో నిజంగా నిబంధనలు పాటించారా? స్థానికత ధ్రువపత్రాలను సక్రమంగా పరిశీలించారా? లేక ప్రభావశీలుల ఒత్తిడితో ఎంపిక జరిగిందా? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందనిఅంగన్వాడీ ఆయా నియామకాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి..

# ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షుడిగా శీమకుర్తి

**జంగారెడ్డిగూడెం -జయ జయహే**



రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ ఏలూరు రూరల్ జిల్లా నూతన కార్యవర్గం ఎంపికైంది. పదవీ కాలం రెండేళ్లు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయని అధ్యక్షుడిగానియమితు డైన జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ పొగాకు వ్యాపారస్థుడు శీమకుర్తి శ్రీనివాసరావు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా నూజివీడు పట్టణానికి చెందిన మాటూరి ప్రసాద్ కోశాధికారిగా ముదినేపల్లికి కి చెందిన సత్యవర ప్రసాద్ ఎంపీ కయ్యారు. రూరల్ జిల్లా కమిటీ లో సుమారు 40మందికి పైగావున్నారు. ఈ కమిటీద్వారా జిల్లా లో ఆర్యవైశ్య సామాజిక వర్గం ద్వారా విశేషంగా సేవా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు. ఈ గురుతర మైన బాధ్యతను సమర్థ వంతంగా నిర్వహించడం ద్వారా తమ తండ్రి శీమకుర్తి కోటేశ్వరరావు పేరు నిలుపు తానని చెప్పారు. కాగా నాయకులు అందరి నీ సంప్రదించి త్వరలో ప్రమాణ స్వీకార కార్యక్రమ తేదీ ఖరారు చేస్తామని పేర్కొన్నారు.

# అధికారంలోకి రాగానే ఒక్కో కుటుంబానికి రూ. కోటి పరిహారం

**- ఏడుగురు మత్స్యకారుల కుటుంబాలకు రూ. 49 లక్షలు అందజేత**

**- పాడైపోయిన బోటుకి బదులుగా కొత్త బోటును ఇప్పిస్తాం**

**మత్స్యకారుల కుటుంబాలకు వైఎస్సార్సీపీ నాయకుల హామీ**

**విశాఖపట్నం, జూలై 19, జయ జయహే :**



ప్రమాదం జరిగిన వెంటనే రెస్క్యూ ఆపరేషన్ చేపట్టకుండా దాదాపు 18 గంటల పాటు ఆలస్యం చేయడం వల్లే ఆరుగురు మత్స్యకారులు గల్లంతయ్యారని వైఎస్సార్సీపీ నాయకులు ఆరోపించారు. విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ నుంచి వేటకు వెళ్లి బోటు తిరగబడిన ప్రమాదంలో ఆరుగురు మత్స్యకారులు గల్లంతు కాగా, 'చిన్నా' అనే మత్స్యకారుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ విషాదకర ఘటన జరిగి 15 రోజులు గడుస్తున్నా కూటమి ప్రభుత్వం, అధికార యంత్రాంగం, స్థానిక మంత్రులు ఇప్పటికీ నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్వయంగా సంతకాలు చేసిన రూ. 7 లక్షల చొప్పున మొత్తం రూ. 49 లక్షల పార్టీ సొంత నిధుల చెక్కులను మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, విశాఖ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజుతోపాటు మాజీ ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్కుమార్, బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తదితరులు ఆదివారం బాధిత బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ బాధితులను పరామర్శించడానికి కూడా సమయం లేని హోం మంత్రి అనిత, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడుల బాధ్యతారాహిత్యాన్ని తీవ్రస్థాయిలో నిలదీశారు. విపత్తు సమయంలో మత్స్యశాఖ మంత్రి ఇంట్లో కూర్చొని 'వర్క్ ఫ్రమ్ హోమ' చేయడం ఉత్తరాంధ్ర మత్స్యకారులను అవమానించడమేనని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం కేవలం రూ. 10 లక్షల ఎక్స్గ్రేషియాతో చేతులు దులుపుకోగా, వైఎస్ జగన్ స్పందించి బాధిత కుటుంబాలకు అండగా నిలిచారన్నారు. ప్రాణాలతో బయటపడి, జీవనోపాధి అయిన బోటును కోల్పోయి రోదిస్తున్న మత్స్యకారుడు 'చిన్నా'ను కూటమి ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో మత్స్యకార భరోసా, ఆయిల్ సబ్సిడీ, 50 ఏళ్లకే పింఛన్ ఇచ్చి జగన్ మత్స్యకారులను ఆదుకున్నారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బాధిత కుటుంబాలకు రూ. కోటి నష్టపరిహారంతో పాటు కొత్త బోటును కూడా అందిస్తామని నేతలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు మొల్లి అప్పారావు, మాజీ శాసన సభ్యులు వెంకటరామయ్య,పార్టీ నాయకులు కోలా గురువులు, కట్టమూరి సతీష్, సన్యాసి పాత్రుడు, బాణాల శ్రీనివాసరావు, సతీష్ వర్మ, మంచ నాగ మల్లేశ్వరి, జివి రామచంద్రరావు, ఉమ్మడి స్వాతి, పళ్ళ దుర్గ, లింగం శ్రీను, జాన్ వెస్లీ, పేర్ల విజయ్ చందర్, చెన్న జానకి రామ్ , అల్లు శంకర్రావు, అంబటి శైలేష్, ఎం సునీల్,కోడిగుడ్ల పూర్ణిమ, బొండా ఉమేశ్వర, దిలీప్, తోట పద్మావతి, సాది పద్మా రెడ్డి, బిపిన్ కుమార్ జైన్, దివ్య కళ, ఈశ్వర్ రావు, పీతల వాసు, ఉమ్మడి కళ్యాణ్, కోడూరు సుశీల , హరికృష్ణ, భోగవల్లి గోవింద్, పద్మశేఖర్, తుల్లీ చంద్రశేఖర్, ఎరంశెట్టి శ్రీనివాస్, సతీష్, మహేష్, అనిల్ శర్మ, కనక ఈశ్వర్ రావు , లాండ్ రమణ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.




# "జగన్ 2.0 సూపర్ యాప్" ఆవిష్కరణ

**విశాఖపట్నం (జయ జయహే)**

మాజీ ముఖ్యమంత్రి , వైస్సార్సీపీ అధ్యక్షులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గంలో జగన్ 2.0 సూపర్ యాప్" ఆవిష్కరణ కార్యక్రమం బిర్లా జంక్షన్,సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్లో విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చింతకాయల సన్యాసిపాత్రుడు,సతీష్ వర్మ ,మాజీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,యస్.ఇ.సి సభ్యులు బాణాల శ్రీనివాసరావు,దేముడుబాబు మాస్టర్,మాజీ కార్పొరేటర్లు వావిలపల్లి ప్రసాద్,కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,అల్లు శంకరరావు,రెయ్యి వెంకటరమణ,బర్కత్ అలీ,కె.వి.యన్ శశికళ,సేనాపతి అప్పారావు,పామోటి బాబ్జి,జి.వి రమణి,దల్లి రామక్రిష్ణ రెడ్డి,వార్డు అధ్యక్షులు పైడి రమణ,బొడ్డేటి కిరణ్,జక్కంపూడి సత్యనారాయణ,బలిరెడ్డి గోవింద్,కె.సుకుమార్,దోప్ప శ్రీను,ఐ.రవికుమార్,వేణు,మెట్ట దమయంతి,కడితి చిరంజీవి,ఎర్రశెట్టి శ్రీనివాసరావు,గుడ్ల అశోక్ రెడ్డి,రాష్ట్ర,జోనల్,జిల్లా,నియోజకవర్గ నాయకులు బొగ్గు శ్రీను, దుప్పలపూడి శ్రీనివాసరావు,మంచ నాగమల్లీశ్వరి,అంబటి శైలేష్,యం.సునీల్,బాణాల తరుణ్,తుళ్ళి చంద్రశేఖర్,బోగవల్లి గోవింద్,ఆడారి దివ్యకళ,నూకరాజు,తిరుమలరావు,పద్మశేఖర్,కర్రీ రామారెడ్డి ,మార్కండేయులు,కరణం క్రిష్ణ,కె.చిన్న,సబ్బవరపు శ్రీను,శ్రీనివాసరెడ్డి,మళ్ళ శ్రీదేవి,వార్డు పరిశీలకులు కర్రీ మురళీక్రిష్ణరెడ్డి,షేక్ బాబ్జి,రాఘవులు,బద్రి,సారిపల్లి సంతోష్,సీపాన రాము,బోణి అప్పారావు,నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు మువ్వల సంతోష్,పప్పల సునీత,హరికృష్ణ,లక్ష్మణరావు,పొన్నాడ అప్పారావు మాస్టర్,హరిపట్నాయక్,గుదే రాజు,భాద శ్రీను,తాటిపూడి రత్నం,సుబ్బారావు,కోట్యాడ సూర్య,అనిల్ శర్మ,సచివాలయం అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు, మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ నిర్లక్ష్యంతో ఆదివాసీ నిరుద్యోగులకు నష్టం

## గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**విశాఖపట్నం, జూలై 19, జయ జయహే**



గత వైసీపీ ప్రభుత్వం జీవో నెం.3 రద్దు తర్వాత ప్రత్యామ్నాయ జీవో తీసుకురావడంలో పూర్తిగా విఫలమవడంతో వేలాది మంది ఆదివాసీ నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలను కోల్పోయారని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిడారి శ్రావణ్ కుమార్ విమర్శించారు. జీసీసీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జీవో నెం.275ను తీసుకువచ్చిందని, అనంతరం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే జీవో నెం.3 అమలులోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు అనంతరం జీవో నెం.3కు ప్రత్యామ్నాయంగా చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాల్సిన వైసీపీ ప్రభుత్వం కాలయాపన చేయడం తప్ప ఎలాంటి ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు జీవో నెం.3కు శాశ్వత పరిష్కారం తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించిందన్నారు. ఐఏఎస్ అధికారి సదా భార్గవి నాయకత్వంలో ఐటీడీఏ ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, మేధావులతో విస్తృతంగా చర్చించి వారి అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని తెలిపారు. ఆ నివేదిక ప్రస్తుతం ముఖ్యమంత్రి పరిశీలనలో ఉందని, న్యాయ నిపుణులతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం జరిగేలా చట్టబద్ధమైన ప్రత్యామ్నాయ జీవో తీసుకురావడంపై ప్రభుత్వం సానుకూలంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. జీవో నెం.3 అంశంపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని కిడారి శ్రావణ్ కుమార్ విమర్శించారు. అధికారంలో ఉన్న సమయంలో రివ్యూ పిటిషన్ కూడా వేయలేదని, ప్రత్యామ్నాయ జీవో తీసుకురావడానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. అందువల్ల ఆదివాసీ సమాజం, మేధావులు, యువత ప్రజా చైతన్య కార్యక్రమాల ద్వారా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.



# బ్రాహ్మణ ఆత్మీయ సదస్సు

**రాజమహేంద్రవరం: జయ జయహే : జూలై 19**

ఆదివారం మన్యం గార్డెన్స్లో జరగనున్న బ్రాహ్మణ ఆత్మీయ సదస్సు విజయవంతం కావాలని కోరుతూ, వేదిక వద్ద శనివారం గణపతి హోమంతోకార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. భమిడిపల్లి వెంకట రమణ మూర్తి (బాబు) దంపతులు పూజలు నిర్వహించారు. సాయంత్రం మార్కండేయ స్వామి ఆలయం నుంచి సభా వేదిక వరకు బ్రాహ్మణ యువత భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, నండూరి రమణ విగ్రహానికి నివాళులర్పించారు. మాదిరాజు శ్రీనివాస్, దూర్వాసుల సత్యనారాయణ, నండూరి సుబ్బారావు, పన్నాల లక్ష్మి సంతోషి, తేజోమూర్తుల నరసింహ మూర్తి, ముత్య సత్యనారాయణ, నిడమర్తి వెంకట్, కోలగంటి రమేష్, రెంటచింతల శ్రీనివాస్, అయ్యప్ప భగవతి, ముత్య శంకర ప్రసాద్, పోరంకి సాయిరామ్ శర్మ, కాశీపట్నపు మణికంఠ, కొటికలపూడి ఈశ్వరరావు, కోలగంటి నాగరాజు, దువ్వూరి గోపి, పొక్కునూరి రవి శర్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభకు నగదు పురస్కారం

**రాజమహేంద్రవరం: జయ జయహే : జూలై 19**

తూర్పు గోదావరి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ డి. నరసింహ కిశోర్ మార్గదర్శకత్వంలో పోలీసు కుటుంబాల చిన్నారుల కోసం నిర్వహించిన 40 రోజుల సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ ఘనంగా ముగిసింది. క్రీడల్లో శిక్షణతో పాటు చిన్నారుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు, పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు.అదేవిధంగా, 10వ తరగతి, ఇంటర్, ఐఐటి , జెఈఈ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బంది పిల్లలకు 5.52 లక్షల నగదు ప్రోత్సాహకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. పోలీసు కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్న ఎస్పీకి సిబ్బంది, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పాటిల్ దేవరాజ్ మనీష్, డీఎస్పీలు, అధికారులు పాల్గొన్నారు.



## ఆది వరహా అవతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు

**చోడవరం జులై 19 జయ జయహే**

జగన్నాథ స్వామి వారి రథోత్సవంలో భాగంగా స్వామివారు పది రోజులపాటు దశావతారంలో భక్తులకు దర్శనం ఇస్తారు.దానిలో భాగంగా ఆదివారం స్వామివారు ఆది వరహా అవతారం లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు కూర్మ జగన్నాథుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వైద్య రంగంలో సాంకేతిక విప్లవంతో మెరుగైన ఆరోగ్య సంరక్షణ

(ప్రతాప్)

**వైద్య రంగం గత కొద్ది సంవత్సరాలుగా అపూర్వమైన సాంకేతిక పరివర్తనను అనుభవిస్తోంది. కృత్రిమ మేధస్సు, స్వయంఅభ్యసన వ్యవస్థలు, యాంత్రిక శస్త్రచికిత్సలు, జన్యు విశ్లేషణ, డిజిటల్ ఆరోగ్య సేవలు, శరీరంపై ధరించే ఆరోగ్య పర్యవేక్షణ పరికరాలు వంటి ఆధునిక సాంకేతికతలు వైద్య సేవల నాణ్యతను గణనీయంగా పెంచుతున్నాయి. వ్యాధులను ముందుగానే గుర్తించడం, చికిత్సను ప్రతి రోగి అవసరాలకు అనుగుణంగా రూపొందించడం, ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడం వంటి అంశాల్లో ఈ సాంకేతికతలు విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్నాయి.**



కృత్రిమ మేధస్సు నేడు వైద్య నిర్ధారణలో కీలక పాత్ర పోషిస్తోంది. కిరణ చిత్రాలు, అయస్కాంత ప్రతిధ్వని చిత్రాలు, శరీర అంతర్గత భాగాల పొరల చిత్రాలను విశ్లేషించే వ్యవస్థలు అత్యంత సూక్ష్మమైన మార్పులను కూడా వేగంగా గుర్తించగలుగుతున్నాయి. క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, మెదడు సంబంధిత రుగ్మతలు, నేత్రవ్యాధుల నిర్ధారణలో ఇవి వైద్యులకు సమర్థ సహాయకులుగా నిలుస్తున్నాయి. విస్తారమైన వైద్య సమాచారాన్ని విశ్లేషించి వ్యాధి సంభావ్యతను అంచనా వేయడం ద్వారా చికిత్సను మరింత సమర్థవంతంగా రూపొందించే అవకాశం కలుగుతోంది.

యాంత్రిక శస్త్రచికిత్సలు వైద్య రంగంలో మరో విశేష పురోగతి. కంప్యూటర్ నియంత్రిత యాంత్రిక వ్యవస్థల సహాయంతో అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలను కూడా అత్యధిక ఖచ్చితత్వంతో నిర్వహించడం సాధ్యమవుతోంది. చిన్న గాయాలు, తక్కువ రక్తస్రావం, తక్కువ నొప్పి, వేగవంతమైన కోలుకునే అవకాశం వంటి ప్రయోజనాలు రోగులకు లభిస్తున్నాయి. ముఖ్యంగా మూత్రపిండ సంబంధిత శస్త్రచికిత్సలు, గుండె శస్త్రచికిత్సలు, క్యాన్సర్ చికిత్సలు, స్త్రీరోగ శస్త్రచికిత్సల్లో ఈ విధానం విస్తృతంగా వినియోగంలోకి వస్తోంది.

వ్యక్తిగత వైద్యం వైద్య రంగానికి కొత్త దిశను చూపుతోంది. ప్రతి వ్యక్తి జన్యుపరమైన నిర్మాణం, జీవక్రియల లక్షణాలు, జీవనశైలి వంటి అంశాలను విశ్లేషించి ఆయా రోగులకు అనువైన చికిత్సను ఎంపిక చేసే విధానమే ఇది. ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సలో జన్యు విశ్లేషణ ఆధారంగా లక్ష్యిత ఔషధాలను ఎంపిక చేయడం వల్ల చికిత్స ఫలితాలు మరింత మెరుగుపడుతున్నాయి. ఒకే వ్యాధికి ప్రతి రోగికి ఒకే విధమైన చికిత్స కాకుండా వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా వైద్య సేవలను అందించే దిశగా ప్రపంచం వేగంగా అడుగులు వేస్తోంది.

శరీరంపై ధరించే ఆరోగ్య పరికరాలు ప్రజల ఆరోగ్య పర్యవేక్షణలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాయి. గడియార రూపంలోని ఆరోగ్య పరికరాలు, జీవ సంకేతాలను కొలిచే పరికరాలు, రక్తంలో చక్కెర స్థాయిని నిరంతరం గమనించే ఉపకరణాలు, గుండె స్పందన, రక్తంలోని ప్రాణవాయు స్థాయిని కొలిచే పరికరాలు ఆరోగ్య పరిస్థితిని నిరంతరం నమోదు చేస్తున్నాయి. ఈ సమాచారం వైద్యులకు తక్షణమే అందుబాటులో ఉండడం వల్ల అత్యవసర పరిస్థితులను ముందుగానే గుర్తించి తగిన చర్యలు తీసుకునే అవకాశం పెరుగుతోంది.

దూర వైద్య సేవలు గ్రామీణ ప్రాంతాలకు ఆరోగ్య సేవలను చేరువ చేస్తున్నాయి. దృశ్య మాధ్యమాల ద్వారా వైద్య సలహాలు, విద్యుదీకృత వైద్య రికార్డులు, డిజిటల్ మందుల చీటీలు, మేఘ ఆధారిత ఆరోగ్య సమాచార వ్యవస్థల ద్వారా నిపుణుల సేవలు దూర ప్రాంతాల ప్రజలకు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. ఆరోగ్య సేవల్లో సమయాన్ని ఆదా చేయడంతో పాటు వైద్య ఖర్చులను తగ్గించడంలో కూడా ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా మారుతోంది.

అయితే సాంకేతిక అభివృద్ధితో పాటు కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. రోగుల వైద్య సమాచార భద్రత, అంతర్జాల దాడుల నివారణ, కృత్రిమ మేధస్సు ఆధారిత నిర్ణయాల్లో పారదర్శకత, వైద్య పరికరాల ప్రమాణీకరణ, డిజిటల్ సేవల అందుబాటులో అసమానత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి అవసరం. సాంకేతికత వైద్యుని స్థానాన్ని భర్తీ చేయదు; అతని నిర్ణయ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే సాధనంగా ఉపయోగపడాలి.

ఆరోగ్య సంరక్షణలో జరుగుతున్న ఈ సాంకేతిక పరివర్తన మానవ జీవిత నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా పయనిస్తోంది. శాస్త్రీయ ఆవిష్కరణలు, నైతిక ప్రమాణాలు, సమాచార భద్రత, వైద్య నిపుణుల అనుభవం పరస్పరం సమన్వయంతో ముందుకు సాగినప్పుడే ఆధునిక వైద్య సాంకేతికత ప్రతి పౌరుడికి సురక్షితమైన, సమర్థవంతమైన, అందుబాటులో ఉండే ఆరోగ్య సేవలను అందించే శక్తిగా నిలుస్తుంది.

# సోషల్ మీడియా యుగంలో నిజమైన సమాచారాన్ని గుర్తించడం ఎందుకు?

(ప్రతాప్)

**సాంకేతిక విప్లవంతో సమాచార ప్రపంచం మన అరచేతిలోకి చేరింది. ఒకప్పుడు వార్తల కోసం పత్రికలు, రేడియో, దూరదర్శన్ వంటి మాధ్యమాలపై ఆధారపడిన ప్రజలు నేడు సామాజిక మాధ్యమాల ద్వారానే క్షణాల్లో సమాచారం పొందుతున్నారు. ఈ మార్పు సమాచారాన్ని అందరికీ చేరువ చేసినప్పటికీ, అసత్య ప్రచారానికి కూడా అదే స్థాయిలో అవకాశం కల్పించింది. ఫలితంగా నిజం, అబద్ధం మధ్య తేడాను గుర్తించడం నేటి సమాజం ముందున్న అతిపెద్ద సవాలుగా మారింది.**




సామాజిక మాధ్యమాల్లో కనిపించే ప్రతి సమాచారం నిజమనే భావన ప్రమాదకరం. నిర్ధారణ లేని వార్తలు, మార్ఫింగ్ చేసిన చిత్రాలు, సందర్భాన్ని మార్చి చూపించే వీడియోలు, కృత్రిమ మేధస్సు సాయంతో రూపొందించిన దృశ్యాలు ప్రజలను సులభంగా తప్పుదోవ పట్టిస్తున్నాయి. కొన్నిసార్లు ఇలాంటి తప్పుడు ప్రచారాలు సామాజిక ఉద్రిక్తతలకు, ఆర్థిక నష్టాలకు, వ్యక్తుల పరువుకు, ప్రజల ఆరోగ్యానికి కూడా ముప్పుగా మారుతున్నాయి. ఒక అసత్య సమాచారం లక్షల మందికి చేరడానికి కొన్ని నిమిషాలే సరిపోతున్నాయి.

ప్రతి సమాచారాన్ని విమర్శనాత్మక దృష్టితో పరిశీలించే అలవాటు పెంపొందించుకోవాలి. వార్తకు మూలం ఏమిటి? అది విశ్వసనీయ సంస్థ నుంచి వచ్చిందా? ఇతర మాధ్యమాలు కూడా అదే విషయాన్ని ధృవీకరించాయా? ప్రచురణ తేదీ ఏమిటి? వంటి ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకున్న తర్వాతే దానిని నమ్మాలి. భావోద్వేగాలను రెచ్చగొట్టే సందేశాలను, నిర్ధారణ లేని సమాచారాన్ని వెంటనే ఇతరులకు పంపకుండా ఆలోచించడం బాధ్యతాయుత పౌరుడి లక్షణం.

ఈ విషయంలో కుటుంబం, పాఠశాల, కళాశాల, మీడియా, ప్రభుత్వ సంస్థలు అందరూ తమ బాధ్యతను నిర్వర్తించాలి. విద్యార్థులకు డిజిటల్ అక్షరాస్యత, సమాచార విశ్లేషణ నైపుణ్యాలు బోధించాలి. ప్రజల్లో వాస్తవ నిర్ధారణ పట్ల అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. సామాజిక మాధ్యమ వేదికలు కూడా తప్పుడు సమాచారాన్ని నియంత్రించే వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలి.

సమాచార స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి ప్రాణం. అయితే ఆ స్వేచ్ఛ బాధ్యతతో కూడి ఉండాలి. నిజమైన సమాచారాన్ని గుర్తించి, నిర్ధారించిన సమాచారాన్నే పంచుకోవడం ప్రతి పౌరుడి నైతిక కర్తవ్యం. సమాజంలో విశ్వాసం, సామరస్యం, ప్రజాస్వామ్య విలువలు నిలవాలంటే వాస్తవాలను గౌరవించే సంస్కృతి పెరగాలి. సామాజిక మాధ్యమాల ప్రభావం ఎంత పెరిగినా, సత్యమే సమాజానికి శాశ్వత మార్గదర్శి అనే విషయాన్ని మరువకూడదు.



## జనసేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం..

### జెండా ఆవిష్కరించిన గురాన దంపతులు

**విజయనగరం (:జయ జయహే)**

విజయనగరం 19వ డివిజన్ లంకాపట్నంలో నూతన జనసేన పార్టీ కార్యాలయం ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. నూతన కార్యాలయాన్ని జనసేన పార్టీ ప్రముఖ నేతలు గురాన అయ్యలు - రాధిక దంపతులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో జనసేన పార్టీ జెండాను వారు ఆవిష్కరించారు..ఈ సందర్భంగా గురాన అయ్యలు - రాధిక దంపతులు మాట్లాడుతూ..లంకాపట్నం మరియు 19వ డివిజన్ ప్రజలకు జనసేన పార్టీని మరింత చేరువ చేయడానికి, ప్రజల సమస్యలపై నిరంతరం అందుబాటులో ఉంటూ పోరాడటానికి ఈ నూతన కార్యాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వార్డు ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, వార్డు నేతలు రౌతు కుమార్, బంగారి వెంకట్, కళ్యాణం త్రినాథ్, చొక్కకుల రాజశేఖర్, జలగడుగుల మహేష్, బంగారి రమేష్, బంగారి శంకర్ రావు, పొట్నూరు లోకేష్, బంగారి జగదీష్, సూరంపల్లి రాజశేఖర్, చెన్న యల్లారావు, చెన్న లక్ష్మణ రావు, డివిజన్ పరిధిలోని జనసైనికులు, వీరమహిళలు , స్థానిక ప్రజలు పాల్గొన్నారు



# బోకం శ్రీనివాసరావు జన్మదిన వేడుకలలో ముఖ్య అతిథిగా చౌక్కాకుల






**సబ్బవరం (జయ జయహే)**

సబ్బవరం మండలం, తవ్వానిపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త బోకం శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని తవ్వానిపాలెం పంచాయితి మాజీ సర్పంచ్ బోకం స్వామినాయుడు ఆధ్వర్యంలో జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చౌక్కాకుల వెంకటరావు పాల్గొని కేక్ కట్ చేసి కూటమి నాయకులు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుల్లిపల్లి గ్రామంలో ఆలయనిర్మాణానికి ధన సహాయం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతులు ప్రధానం చేశారు. పేదలకు బియ్యము, వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు కర్రి కనకరాజు, సబ్బవరం మండలం టిడిపి పార్టీ మాజీ అధ్యక్షులు మిడతాన మహాలక్ష్మినాయుడు, అంతకాపల్లి ఎంపీటీసీ చౌక్కాకుల గోవింద, సబ్బవరం ఎంపిటిసి బైలపూడి దేముడు బాబు, జనసేన పార్టీ నాయకులు ఇందల రమణ, డైరెక్టర్ బలిరెడ్డి అప్పారావు, మాజీ సర్పంచ్ మామిడి శంకరరావు, ఆకుల గణేష్, బైలపూడి రమణ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

**ప్రముఖ వ్యాపారవేత్త త్రిపురమల్లు అరుణ్ కుమార్**

**గుంటూరు (జయ జయహే)**

గుంటూరు నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోరుంట్లనందుగల షిరిడి సాయి ఆధ్యాత్మిక మరియు సేవాసమితిని ఘౌరా సేవా సంస్థల ప్రతినిధులు సందర్శించి అక్కడున్న విద్యార్థులు, వయోవృద్ధులతో ముచ్చటించారు, ప్రముఖ వ్యాపార వేత్త సేవా తత్పరులు త్రిపురమల్లు ప్రసంగిస్తూ విద్యార్థులు చిన్ననాటి నుండే తమ అభీష్టం మేరకు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, ఆ దిశగా నిరంతరం కృషి చేస్తే ఉత్తమ కొలువులు పొందేందుకు మరియు జీవితంలో విజయం సాధించేందుకు వీలవుతుందని ,, విద్యార్థుల్లో పుస్తక పఠనాన్ని పెంపొందించేందుకు, నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు గ్రంథాలయాలను, కంప్యూటర్ శిక్షణా తరగతులను ఏర్పాటు చేయాలని, ఆ దిశగా తమ వంతు సహాయ సహకారాలు తప్పకుండా అందజేస్తామని తెలిపారు. ముఖ్యంగా యువతను భాగస్వామ్యం చేసుకుంటూ స్వచ్ఛంద సేవా సంస్థల సమన్వయ సహకారంతో గుంటూరు నగరంలో గల పలు సమస్యల పరిష్కారానికి కార్యచరణ రూపొందిస్తున్నట్టు తెలిపారు. జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ 2500 గజాల విస్తీర్ణంలో గోశాల, ఉద్యానవనంతో ప్రశాంతమైన ప్రాంగణంలో క్రమశిక్షణతో అనాథలు, నిరుపేదలకు అండగా నిలుస్తున్న షిరిడీ సాయి ఆధ్యాత్మిక మరియు సేవా సమితి 50 మంది అనాథ విద్యార్థులకు, 50 మంది ఒంటరి వయోవృద్ధులకు ఉచితంగా ఆశ్రమం కల్పించడం సంతోషకరమన్నారు. 146 కోట్ల మంది భారతీయులకు అన్నం పెడుతున్న రైతన్నలు కష్టాల్లో ఉన్నారని, విద్యార్థులు వ్యవసాయ రంగం వైపు దృష్టి సారించగలిగితే సత్ఫలితాలను పొందవచ్చన్నారు. గుంటూరు నగరంలో గల సేవా సంస్థలన్నింటినీ ఏకత్రాటిపైకి తీసుకొచ్చి, దాతలు అందించే విరాళాలతో వాటిని మరింత బలోపేతం చేసి సేవా కార్యక్రమాల పరిధిని విస్తృత పరుస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, షిరిడీ సాయి ఆధ్యాత్మిక మరియు సేవా సమితి వ్యవస్థాపకులు ఓరుగంటి విశ్వనాథం ప్రసంగించారు ఈ సందర్భంగా త్రిపురమల్లు అరుణ్ కుమార్ షిరిడీ సాయి ఆధ్యాత్మిక మరియు సేవా సమితికి లక్ష రూపాయల ఆర్థిక విరాళాన్ని ప్రకటించారు, వారి సౌజన్యంతో అతిథుల చేతుల మీదుగా బాల బాలికలకు, వృద్ధులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. స్వయం ఉపాధి నిమిత్తం ఆటో కొనుగోలు చేసేందుకుగాను త్రిపురమల్లు అరుణ్ కుమార్ 25 వేలు మరియు నేస్తం ఫౌండేషన్ 25 వేలు, మొత్తం 50 వేల రూపాయలను గుంటూరు కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్ షేక్ జానీకి ఈ కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు ధనుంజయ రెడ్డి, కోవిడ్ ఫైటర్స్ వ్యవస్థాపకులు పఠాన్ అల్లాబక్షు, షిరిడీ సాయి ఆధ్యాత్మిక మరియు సేవా సమితి కార్యదర్శి శ్రీధర్, అనుమోలు ఏడుకొండలు, డాక్టర్ ఓరుగంటి దేవసేన, అంబేద్కర్ స్టూడెంట్స్ యూనియన్ వడ్డిముక్కల సురేష్, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ధార్మిక్ సేవా ఫౌండేషన్ దాతృత్వం

**పాతపాడి, బాలరేవుల లో మినరల్ వాటర్ ప్లాంట్లు...**

**2 ఆలయాల పునరుద్ధరణ..**



**కొయ్యూరు : (జయ జయహే )న్యూస్ జులై 20,**

ధార్మిక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్లూరి, అనకాపల్లి, పోలవరం జిల్లాల్లో పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కొయ్యూరు మండలంలో త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాలరేవుల గ్రామంలో, కలుషిత నీటి కారణంగా కిడ్నీ సంబంధ వ్యాధులు వస్తున్న పాతపాడి గ్రామంలో సురక్షిత త్రాగునీరు అందించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి ఫౌండేషన్ ప్రతినిధులు ముందుకు వచ్చారు. శని, ఆదివారాల్లో ఫౌండేషన్ ప్రతినిధులు రాజశేఖర్ రెడ్డి, రాట్నాల సూర్య ఆయా గ్రామాల్లో పర్యటించారు. వారితో పాటు వనవాసి కళ్యాణ ఆశ్రమం రాష్ట్ర కమిటీ సభ్యులు డివిడి ప్రసాద్, బీజేపీ అల్లూరి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గౌరీ పార్వతి, బీజేపీ నేతలు డి.పద్మరాజు, ఎం.చక్రరావు, ఏ.రాజుబాబు, ఆర్.చంద్రరావు, జి.దేవుడు, నాగేశ్వరరావు, టి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులతో సమావేశమై మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. అలాగే బాలరేవుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారు. త్వరలోనే పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. పోలవరం జిల్లా రాజవొమ్మంగి, అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలాల్లోని గ్రామాల్లోనూ ఫౌండేషన్ చేపట్టబోయే సేవా కార్యక్రమాలను ప్రజలకువివరించారు. పెద్దమాకవరం గ్రామంలోని అసంపూర్తిగా ఉన్న శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయం, బ్రహ్మ లింగేశ్వర స్వామి ఆలయం మరియు పాత రావణాపల్లి రామాలయం లను ఫౌండేషన్ ప్రతినిధులు సందర్శించారు. మోదకొండమ్మ ఆలయ నిర్మాణం పూర్తి చేయడం, బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయానికి చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయడం, రావణాపల్లి రామాలయ నిర్మాణం పూర్తి చేసేందుకు ఫౌండేషన్ హామీ ఇచ్చింది. ఏకకాలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ధార్మిక్ సేవా ఫౌండేషన్ ప్రతినిధులకు మండలవాసులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఆంజనేయస్వామి ఆలయంలో హుండీ చోరీ

**చోడవరం జులై 19 జయ జయహే**

చోడవరం లక్ష్మీపురం రోడ్డు ద్వారక నగర్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు శనివారం అర్ధరాత్రి హుండీ లో నగదు చోరీ చేశారు. ఆలయంలోకి ప్రవేశించిన వ్యక్తులు రెండు హుండీలను పగలగొట్టి అందులో గల సుమారు 20000 రూపాయల నగలను చోరీ చేసినట్టు ఆలయ కమిటీ పేర్కొంది. అయితే ఈ చోరీ సంఘటన సిసి కెమెరాలో రికార్డు అయింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## చోడవరం ఎస్సీ బాలికల హాస్టల్ను సందర్శించిన ఎమ్మెల్యే

**చోడవరం జూలై 19 జయ జయహే**

చోడవరం టౌన్‌లో గల ఇంటర్మీడియట్ ఎస్సీ బాలికల హాస్టల్ ను ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు సందర్శించి, విద్యార్థినులకు కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా విద్యార్థినులకు దుప్పట్లు, తలగడలు, దుస్తులనుపంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థినుల విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేసే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కల్లబొల్లి కబుర్లతో గోవాడ సుగర్స్ ను గాలికి వదిలేసిన పాలకులు, అధికారులు

**చోడవరం,జూలై 19, జయ జయహే**

గోవాడ ఫ్యాక్టరీ పర్సన్ ఇంచార్జ్ జిల్లా కలెక్టర్, అధికార కూటమి ప్రభుత్వం కల్లబొల్లి కబుర్లు, రోజుకో డ్రామా తో చెరకు రైతులు, కార్మికులకు పాత బకాయిలు చెల్లించకుండా నిలువునా మోసం చేస్తున్నారని, తక్షణమే బకాయిలు చెల్లించాల్సిందిగా ఏ.పీ చెరుకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు వెంకటరమణ (కాసుబాబు), ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు లు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ఫ్యాక్టరీ గేటు వద్ద ఆదివారం బకాయిలు చెల్లింపులు కోసం మీడియాతో మాట్లాడుతూ కూటమి పాలనలో కార్మికులు, చెరకు రైతులను మోసం చేసేందుకు మరో కొత్త డ్రామాకు తెర లేపారన్నారు. 2024-25 క్రషింగ్ సీజన్లో ఫ్యాక్టరీకు సరఫరా చేసిన చెరుకు బకాయిల చెల్లింపులు, ఫ్యాక్టరీలో క్రషింగ్ ప్రారంభించాలని నిరసన దీక్షలు చేస్తున్న సమయంలో చోడవరం, మాడుగుల ఎమ్మెల్యేలు రైతాంగానికి కార్మికులకు బకాయిల చెల్లింపులకు హామీలు ఇచ్చి నెలలు, సంవత్సరాలు దాటుతున్నను । ఎమ్మెల్యేల హామీల్లో ఎటువంటి స్పందన లేదన్నారు. కొందరు టిడిపి కోవర్టుల అద్భుతమైన నటన చాతుర్యంతో నిరసనల ను తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తున్నారు.

## నేడు వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం

**మాడుగుల జూలై 19 జయ జయహే**



మాడుగుల నియోజవర్గ అమరావతి ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహణలో కార్యక్రమంలో భాగంగా సోమవారం మధ్యాహ్నం మాడుగుల నియోజవర్గంలో గల ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించనున్నట్టు నియోజకవర్గ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ ఆదివారం తెలిపారు. కాబట్టి మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల మాడుగుల, చీడికాడ,కె.కోటపాడు దేవరాపల్లి మండలంలో గల అన్నీ ప్రభుత్వ,జిల్లా పరిషత్, కె.జి.బి.వి,మోడల్ స్కూల్,రెసిడెన్షియల్ , ట్రైబల్ వెల్ఫేర్ యాజమాన్యాలలో పనిచేస్తున్న వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు అందరూ అమరావతి ఛాంపియన్ కప్ క్రీడాపోటీల నిర్వహణ నిమిత్తం కో ఆర్డినేషన్ మీటింగ్ కు విధిగా హాజరుకావాలన్నారు.

# కోమళ్లపూడిలో 220కేవీ విద్యుత్తు ఉప కేంద్రం -ప్రజలకు ఊరట

**బుచ్చియ్యపేట జయ జయహే**



బుచ్చెయ్యపేట మండల ప్రజలకు త్వరలో మంచి రోజులు రానున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మండలంలో కొత్త 220 కె.వి. విద్యుత్తు ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఈపీడీసీఎల్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. బుచయ్య పెటమండలం కొండెంపూడికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన కోమళ్లపూడి రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ స్థలాన్ని గుర్తించారు. అనకాపల్లి, నర్సీపట్నం, పాడేరు ప్రాంతాలకు మధ్యలో ఉండటంతో ఈ ప్రాంతం సబ్‌స్టేషన్‌కు అత్యంత అన-ువైనదని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.20 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా.వేశారు.
ఇప్పటివరకు బుచ్చెయ్యపేట మండలంలో వడ్డాది, రాజాం వద్ద ఉన్న రెండు 33కేవీ ఉప కేంద్రాలపైనే ఆధారపడాల్సి వస్తోంది. అదనంగా కశింకోట, చీడికాడలోని 132కేవీ సబ్‌స్టేషన్ల నుంచి కూడా విద్యుత్ సరఫరా జరుగుతోంది. జనాభా పెరుగుదల, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలతో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగింది. దీంతో వేసవిలో లో-వోల్టేజ్, పవర్ కట్స్ వంటి సమ-స్యలు తరచూ వస్తున్నాయి. 220 కె.వి. సబ్‌స్టేషన్ వస్తే ఒకవేళ ఏదైనా సబ్‌స్టేషన్‌లో సాంకేతిక సమస్య వచ్చినా, మిగతా సబ్‌స్టేషన్ల నుంచి వెంటనే విద్యుత్‌ను మళ్లించే అవకాశం ఉంటుంది. దీంతో పవర్ కట్ సమస్యలు తొలగిపోతాయి : ఎక్కువ లోడ్ ఉన్నప్పుడు వోల్టేజ్ డ్రాప్ అయ్యే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఇళ్లల్లో ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, మోటార్లు సక్రమంగా పనిచేస్తాయి. రైతులకు సాగుకు కూడా ఇది ఎంతో ఉపయోగపడుతుంది. మండలంలో కొత్త ఇళ్లు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలు పెరుగుతున్నాయి. పెరిగే డిమాండ్‌ను తట్టుకునేందుకు ఈ సబ్‌స్టేషన్ దోహదపడుతుంది. సబ్‌స్టేషన్‌తో పాటు కొత్త టవర్ లైన్లను కూడా నిర్మించనున్నారు. దీనివల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయాలు రాకుండా చూసే వీలుంటుంద దీనిపై విద్యుత్ అధికారులు స్థల పరిశీలన పూ-ర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నామని విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే బుచ్చెయ్యపేటతో పాటు చుట్టుపక్కల 20కి పైగా గ్రామాలకు ప్రయోజనం కలుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మె-ుత్తంగా ఈ 220 కె.వి. సబ్‌స్టేషన్ వల్ల బుచ్చెయ్యపేట మండలంలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

# ఉపాధ్యాయుల విభజనపై అవగాహన సదస్సు





**అనకాపల్లి జయ జయహే**

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల చంద్రశేఖర్ కళ్యాణ మండపంలో ఉపాధ్యాయుల అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్రపతి ఉత్తర్వులు 2025 ఉపాధ్యాయుల విభజన పై జిల్లా ఎపిటిఎఫ్ అధ్యక్షతన వై శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ సదస్సులో ముఖ్య వక్తలుగా ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల ఉమ్మడి రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కే వేణుగోపాల్ ఈ సభకు హాజరయ్యారు ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన ఉపాధ్యాయుల విభజన ప్రక్రియను వివరించి అక్కడ ఏర్పడిన ఇబ్బందులను వాటిపై ఉన్న సమస్యలను సంఘాల ప్రతినిధులకు అని సవివరంగా ఆ సభలో వివరించడం జరిగింది తెలంగాణ ఉద్యోగుల విభజనలో జరిగిన లోపాలు ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల విభజనలో పునరావృతం కాకుండా ఏపీటీఎఫ్ నాయకులు జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు ఇదే సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు మంజుల మాట్లాడుతూ విభజనపై ఉపాధ్యాయులు లేవనెత్తుకున్న అంశాలన్నిటిని పరిశీలిస్తున్నామని అందులో ఉన్న సమస్యలను గుర్తిస్తున్నామని ముఖ్యమైన వాటికి ప్రాతినిధ్యం ఇస్తున్నామని ఇంకా విద్యాశాఖలో జిల్లాల వారి పోస్టులు విభజన జరగాల్సి ఉందని అల్లూరు సీతారామరాజు జిల్లాను జోన్ వన్ గా మార్చాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని ఉమ్మడి విశాఖ జిల్లాలోని అల్లూరు సీతారామరాజు జిల్లాలో 1/70 చట్టం అమలులో ఉన్న కారణంగా గిరిజనేతర ఉపాధ్యాయులు విభజనలో అల్లూరి జిల్లాకు ఎలాటైతే వారిని అనకాపల్లి విశాఖ జిల్లాలో రాబోయే ఖాళీలోకి తిరిగి వచ్చే విధంగా ఏపీటీఎఫ్ జి ఏడికి ప్రాతినిధ్యం చేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తమరాన త్రినాధ, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి వెంకటపతి రాజు, అనకాపల్లి విశాఖ జిల్లా నాయకులు కేకే ఎల్ఎన్ ధర్మారావు, ఎస్ దుర్గాప్రసాద్, సిహెచ్ కరుణాకర, టి రామకృష్ణారావు విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసరావు అలాగే విశాఖ అనకాపల్లి జిల్లా నుండి 300 మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి హాజరై ఈ సభను విజయవంతం చేయడం జరిగింది



## టీడీపీ వెంకటయ్యను పరామర్శించిన నాయకులు

**కె.వి.బి పురం, జులై 19,జయజయహే**

కె.వి.బి పురం మండలంలోని గుంటిపేడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వెంకటయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మునస్వామి యాదవ్ ఆదివారం గుంటిపేడు లోని కార్యకర్త వెంకటయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని వారికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. అనారోగ్యంతో ఉన్న కార్యకర్త నాయకుల భరోసాను చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ దొరబాబు నాయుడు గారు, పార్లమెంటు పాలేకర్ సంఘ కన్వీనర్ వెంకటకృష్ణయ్య , యువత అధ్యక్షులు వాసు నాయుడు , గ్రామ కమిటీ అధ్యక్షులు బండి బాబు , యూనిట్ ఇంచార్జి సురేష్ , గుంటిపేడు గ్రామ కమిటీ అధ్యక్షులు మధు యాదవ్ , జనేసేన మండల ప్రధాన కార్యదర్శి ముని శేఖర్ , బూత్ ఇంచార్జి జయకృష్ణ , ఆయకట్టు చైర్మన్ ప్రభాకర్ , టీడీపీ సీనియర్ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.



## శివయ్యకు విరాళం

**శ్రీకాళహస్తి, జులై 19,జయజయహే.**

గుంటూరు జిల్లాకు చెందిన భక్తుడు సత్యనారాయణ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి సేవలో భాగంగా దేవస్థానానికి రూ.45,000లు విలువ గల కంచు గంటను విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి బి.కె. వెంకటేశులు, దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ కె. సాయిప్రసాద్ సమక్షంలో భక్తుడు కంచు గంటను దేవస్థానానికి అందజేశారు. కార్యక్రమంలో సంబందం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, దేవస్థానం అధికారులు, అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## జాల్లంపల్లిలో పశు వైద్య శాల ఏర్పాటుకు పరిశీలన

**మాడుగుల జూలై 19 జయ జయహే**

మాడుగుల జాలంపల్లి లో పశు వైద్యశాల ఏర్పాటుకు గల అవకాశాలను ఆదివారం పశు సంవర్ధక శాఖ అధికారులు పరిశీలించారు. జాలంపల్లి ఎల్. పొన్నవోలు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో పశువైద్యశాల మంజూరు కోసం ప్రజా ఫిర్యాదుల వ్యవస్థ లో జాలంపల్లి గ్రామస్థులు చేసిన ఫిర్యాదు పై జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి వారి ఆదేశాలు మేరకు మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా. చిట్టి నాయుడు ఆయా గ్రామాల్లో పర్యటించి పాడి రైతులతో మాట్లాడారు. ఆయా గ్రామాల్లో అందుతున్న పశు వైద్య సేవలను, పశు సంపద లభ్యత, సాధ్యా సాధ్యాలపై నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు.



## జగన్నాథ స్వామి తీర్థ మహోత్సవంలో పాల్గొన్న సీఎం రమేష్, కొణతాల

**అనకాపల్లి జయ జయహే**

దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 25వ తేదీ వరకు శ్రీ సుభద్ర బలభద్ర జగన్నాథ స్వామి తీర్థ మహోత్సవాలు అత్యంత వైభవంగా గూడ్స్ రోడ్ లో గల ఇంద్రజమును హాల్లో ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నరు ఈ కార్యక్రమానికి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొనడం జరిగింది వీరికి దేవాదాయశాఖ అధికారులు పాలకవర్గ సభ్యులు ఘనంగా మేళతాళాలతో పండితుల వేద మంత్రోచ్ఛ రణాల మధ్య పూర్ణ కలశంతో దేవాలయ చైర్మన్ దాడి బుజ్జి పాలకవర్గ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలోకి తోడుకొని వెళ్లడం జరిగింది. అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించి వీరిద్దరికి తీర్థ ప్రసాదములు స్వామివారి చిత్రపటాన్ని అందించే దృశ్యాలువతో కమిటీ సభ్యులు సత్కరిస్తే పండితులు వేద ఆశీర్వచనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భక్తులు పాల్గొనడం జరిగింది



## కూటమి ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు మహర్దశ.

**సత్యవేడు, జులై 19,జయజయహే**

కూటమి ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు మహర్దశ అని టిడిపి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని ఎస్సీ ఎస్టీ బీసీ సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఎస్సీ ఎస్టీ బీసీ సాంఘిక సంక్షేమ హాస్టల్లో మెరుగైన సౌకర్యాలను విద్యార్థులకు కల్పిస్తున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు ఆదివారం నారాయణ వనం ఎస్సీ హాస్టల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి హాస్టల్ లో విద్యార్థుల కోసం కొత్తగా మంజూరు చేసిన వివిధ రకాల వస్తు సామాగ్రిలను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు అందజేశారు.విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో ఉన్న త స్థితికి చేరుకొని వారి కుటుంబాలను అభివృద్ధి పదంలోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కోరారుఅంతకుముందు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గారిని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో పాటు స్థానిక నాయకులు దుశ్శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ఏఎస్ బ్ల్యాఓ హాస్టల్ వార్డెన్ హరిబాబు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులుఅచ్చుకట్ల హరి మాణిక్యం రెడ్డి,సుధా బాబు, సోడా మణి రెడ్డి,శ్రీనివాసులు, దేవరాజులు, పాఠశాల చైర్మన్ మోహన్ బాబు, నాగరాజు, మునయ్యపాల్గొన్నారు.

## భక్త జనం జేజేలు నడుమ ఇడింబి, బకాసురుల వధ

**శ్రీకాళహస్తి, జులై 19 ,జయ జయహే.**

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామి వారి బ్రహ్మోత్సవాలు వేడుక గా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ఇడుం బాసర బకాసురు ల వద ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా మోదమ్మ ఘటాల పండగ

**మాడుగుల జూలై 19, జయ జయహే**

మాడుగుల మండలం ఘాటీరోడ్డు జంక్షన్ లో ఆదివారం శ్రీ మోదకొండమ్మ వారి పాదముల ఆలయంలో ఘటాల పండుగ ఘనంగా జరిగింది. శ్రీ మొదమాంబ వర్తక సంఘం, మొదమాంబ ఆటో యూనియన్ వారి ఆధ్వర్యంలో 108ఘటముల తో పండగ మహోత్సవం నిర్వహించారు.ప్రతి సంవత్సరం ఆషాడ మాసం లో ఈ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే మార్కెట్ కమిటి చైర్మన్ పుప్పాల అప్పలరాజు, ఎంపీపీ టీబీ రాజారామ్,జనసేన మండల నాయకులు శివాజీ. టిడిపి నాయకులు పుప్పాల రమేష్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ కొండలరావు,మండల స్థాయి నాయుకులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మోదకొండమ్మ ఆలయ కమిటీ పెద్దలు కోట్ని సత్తిబాబు, పుట్టా బలరాం, పెచ్చట్టి కొండలరావు,పెచిట్టి నాని, కరణం కొండలరావు,ఆటో యూనియన్ ప్రెసిడెంట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## జీవో 396ను రద్దు చేయాలి

### నేటి నుంచి దస్తావేజు లేఖరుల 'పెన్ డౌన్' సమ్మె

**మాడుగుల జూలై 19 జయ జయహే**

ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 396 దస్తావేజు లేఖరుల జీవనోపాధిని దెబ్బతీసేలా ఉందంటూ మాడుగుల మండల దస్తావేజు లేఖరుల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వివాదాస్పద జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబోయే 'పెన్ డౌన్' (విధుల బహిష్కరణ) కార్యక్రమానికి మాడుగుల లేఖరులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు మండల కేంద్రంలో అత్యవసరంగా సమావేశమైన లేఖరులు, ఈ కొత్త నిబంధనల వల్ల అటు లేఖరుల కుటుంబాలతో పాటు, ఇటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చే సామాన్య ప్రజలు, కక్షిదారులు కూడా తీవ్ర ఇబ్బందులు పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన హక్కుల కోసం సాగించే ఈ 12 రోజుల పోరాటానికి కక్షిదారులు, ప్రజలు సహకరించి అండగా నిలవాలని మాడుగుల దస్తావేజు లేఖరుల సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.



## ఐఐటీ సీటు సాధించిన గౌరవ్ సిద్ధిధ్‌ను అభినందించిన ఎమ్మెల్యే

**చోడవరం జులై 19 జయ జయ**

చోడవరం మాజీ పంచాయతీ సర్పంచ్, మాజీ చక్కెర సకురు పెంటారావు మనవడు గౌరవ్ సిద్ధిధ్ దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలలో ఒకటైన ఐఐటీ (బీహెచ్‌యూ), వారణాసిలో సీటు సాధించడం పట్ల చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు హర్షం వ్యక్తం చేస్తూ గౌరవ్ సిద్ధిధ్‌ను ఆదివారం అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కృషి, అంకితభావం, పట్టుదలతో సాధించిన ఈ విజయం ప్రతి విద్యార్థికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఉన్నత విద్యను విజయవంతంగా పూర్తి చేసి దేశాభివృద్ధికి, సమాజ సేవకు తన వంతు కృషి చేయాలని గౌరవ్ సిద్ధిధ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చోడవరం ఆసుపత్రి చైర్మన్ దేవరపల్లి వెంకటప్పారావు పాల్గొన్నారు.

# శ్రీసిటీ అకార్డ్ స్కూల్ కు కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ గుర్తింపు

## స్కూల్ యాజమాన్యాన్ని అభినందించిన మంత్రి లోకేష్.

**శ్రీసిటీ, జూలై 19, జయ జయహే.**

శ్రీసిటీలోని అకార్డ్ స్కూల్‌కు యుకె కు చెందిన ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ గుర్తింపు లభించింది. దీనిని అధికారికంగా ధృవీకరిస్తూ ఐ ఏ 770 కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ నంబర్‌ను కేటాయించారు. దీంతో అకార్డ్ స్కూల్లో ఇకపై కేంబ్రిడ్జ్ ప్రైమరీ (5--11 ఏళ్లు), కేంబ్రిడ్జ్ లోయర్ సెకండరీ (11--14 ఏళ్లు) విద్యా కార్యక్రమాలను అమలుచేయనున్నారు. ఈ గుర్తింపుతో విద్యార్థులకు ప్రపంచ ప్రమాణాలకు అనుగుణమైన పాఠ్యాంశాలు, అంతర్జాతీయ స్థాయి కేంబ్రిడ్జ్ చెక్‌పాయింట్ అసెస్‌మెంట్లు, ఉన్నత విద్యతో పాటు గ్లోబల్ అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అందించే అవకాశం కలుగుతుంది. సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించే విధంగా ఈ పాఠ్య ప్రణాళిక రూపొందించబడి ఉంటుంది. ఈ సందర్భంగా అకార్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ బృందా త్యాగరాజన్ మాట్లాడుతూ, కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ నెట్‌వర్క్‌లో భాగస్వామ్యం కావడం తమకు గర్వకారణమని తెలిపారు. విద్యార్థులను స్థానికంగానే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించేలా తీర్చిదిద్దే విద్యను అందించేందుకు ఈ గుర్తింపు దోహదపడుతుందని చెప్పారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి దీనిపై స్పందిస్తూ, శ్రీసిటీ సుస్థిర అభివృద్ధి ప్రణాళికలో విద్య ఒక కీలకమైన అంశమని పేర్కొన్నారు.



అకార్డ్ స్కూల్‌కు కేంబ్రిడ్జ్ గుర్తింపు రావడం ద్వారా శ్రీసిటీలో ప్రపంచ స్థాయి విద్యా అవకాశాలు మరింత విస్తరిస్తాయని, భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దే దిశగా ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ప్రశాంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అకార్డ్ స్కూల్ ఇప్పటికే సమగ్ర విద్యకు ప్రాధాన్యత ఇస్తుండగా, తాజా గుర్తింపుతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంబ్రిడ్జ్ విద్యాసంస్థల నెట్‌వర్క్‌లో చేరింది. అలాగే ఉపాధ్యాయులకు కేంబ్రిడ్జ్ శిక్షణా కార్యక్రమాలు అందుబాటులోకి రావడం ద్వారా బోధన నాణ్యత మరింత మెరుగుపడనుంది. .స్కూల్ యాజమాన్యానికి మంత్రిలోకేష్ అభినందనలు. శనివారం శ్రీసిటీ హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసిన అకార్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ బృందా త్యాగరాజన్, కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ గుర్తింపును ఆయన దృష్టికి తెచ్చారు. స్కూల్ యాజమాన్యాన్ని మంత్రి లోకేష్ అభినందించారు గుర్తింపు ప్రాంత విద్యా అభివృద్ధికి ప్రధాన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డితో పాటు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.



# యువతకు 'మేల్కొలుపు'.. దారి తప్పనివ్వం: సి ఐ గణేష్

**ధవళేశ్వరం: జయ జయహే:జూలై 19:**

సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన యువత పెడదారి పట్టకుండా, బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు ఆదివారం ధవళేశ్వరంలోని వడ్డెర కాలనీ, పివిఆర్ లేఔట్ పరిధిలో యూత్ కనెక్ట్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ గణేష్మాట్లాడుతూనేటి యువత క్షణికానందం కోసం గంజాయి, మత్తు పదార్థాల వంటి సామాజిక రుగ్మతల బారిన పడి, తమ బంగారు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్నారు. 'ఈజీ మనీ' ఆశ చూపే క్రికెట్ బెట్టింగ్‌లు, ఆన్‌లైన్ జూదాలు ఒక మాయాజాలం. ఇవి మీ ఆర్థిక పునాదులను దెబ్బతీయడమే కాకుండా, మిమ్మల్ని మానసిక సంఘర్షణకు గురిచేసి నేరప్రవృత్తి వైపు మళ్ళిస్తాయి. కాబట్టి, సామాజిక చైతన్యంతో మెలగండి. చట్టాన్ని గౌరవించండి, మహిళల పట్ల గౌరవంగా ఉండండి. మీరు చేసే ఒక్క తప్పు మీ భవిష్యత్తును, మీ కుటుంబ గౌరవాన్ని మంటగలుపుతుందని గుర్తించండి.వాహనాలు నడిపేటప్పుడు అతివేగం ప్రమాదకరమని, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మహిళా భద్రత విషయంలో రాజీ లేదని, ఈవ్ టీజింగ్ లేదా ఏదైనా నేరపూరిత చర్యలకు పాల్పడితే కఠినమైన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలకు, పోలీసులకు మధ్య అగాధాన్ని తగ్గించి, స్నేహపూర్వక వాతావరణంలో సమస్యలను పరిష్కరించుకోవడమే ఈ 'యూత్ కనెక్ట్' ప్రధాన ఉద్దేశమని సిఐ గణేష్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై హరిబాబు స్థానిక యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ చైర్మన్‌గా గనీరెడ్డి

**చోడవరం జులై 19 జయ జయహే**

చోడవరం లయన్స్ క్లబ్ నూతన చైర్మన్‌గా నల్లమిల్లి గనిరెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు , అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు నూతన చైర్మన్ నల్లమిల్లి గనిరెడ్డి కి అభినందనలు తెలియజేస్తూ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమాజ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించి ప్రజలకు ఉపయోగపడే సేవలను అందించాలని ఆకాంక్షించారు.అనంతరం నూతన చైర్మన్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, లయన్స్ క్లబ్ సభ్యులు, కార్యకర్తలు, ప్రముఖులు అభిమానులు పాల్గొన్నారు.



# అయోధ్యకు ట్రైన్‌ను ప్రారంభించిన సీఎం రమేష్, కొణతాల

**అనకాపల్లి జయ జయహే**

అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం ప్రజల ఆధ్యాత్మిక ధార్మిక చైతన్యాన్ని పెంపొందించే సదుద్దేశంతో పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ నేతృత్వంలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ వారణాసి అయోధ్య తీర్థయాత్ర ప్రత్యేక రైలు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తీర్థయాత్రకు బయలుదేరిన ప్రతి యాత్రికులకు వారు శుభాకాంక్షలు తెలియజేసే జెండా ఊపి ఈ ప్రత్యేక రైలు ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డిసిఎంఎస్ చైర్మన్ కె బాలాజీ,బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో తీర్థయాత్రకు వెళ్లే భక్తులు ప్రజలు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది





# ఘాట్ రోడ్ జంక్షన్‌లో క్రికెట్ నెట్ ప్రాక్టీస్ జోన్ ప్రారంభం

**మాడుగుల జులై 19 జయ జయహే**

మాడుగుల ఘాట్ రోడ్ జంక్షన్‌లో మోదమ్మ పండుగ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన క్రికెట్ నెట్ ప్రాక్టీస్ జోన్ ను శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే దిశగా క్రికెట్ నెట్ ప్రాక్టీస్ జోన్ ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు.

# విశాఖలో ఘోర రోడ్డు ప్రమాదం

## లారీని ఢీకొట్టిన కారు.. నలుగురు అక్కడికక్కడే దుర్మరణం!

## మృతులంతా పల్నాడు జిల్లా వాసులు



**విశాఖపట్నం, జూలై 19, జయ జయహే :**

విశాఖ సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారు జామున ఒక ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆనందపురం - అనకాపల్లి నేషనల్ హైవేపై గండిగుండం సమీపంలో వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి, ముందున్న లారీని బలంగా ఢీకొట్టింది. ఈ భీకర ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో కారు డ్రైవర్ కూడా ఉన్నారు. శుభకార్యానికి వెళ్తుండగా ఈ విషాదం చోటు చేసుకుంది. ఏపీలోని పల్నాడు జిల్లా వినుకొండ నుంచి శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో జరగబోయే ఒక శుభకార్యానికి హాజరయ్యేందుకు వీరంతా కారులో బయలుదేరారు. ప్రమాద సమయంలో కారులో మొత్తం ఐదుగురు ప్రయాణ స్తున్నారు. ప్రమాదం ధాటికి కారు పూర్తిగా నుజ్జునుజ్జయింది. పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే పీఏ (పర్సనల్ అసిస్టెంట్) చంద్రశేఖర్ ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం విశాఖ పట్నం లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన వారిలో చంద్రశేఖర్ కుమారుడు కూడా ఉన్నట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఈ వార్త తెలియడంతో వారి స్వగ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. సంఘటన విషయం తెలియగానే రంగంలోకి దిగిన పోలీసులు ప్రమాదంపై ఆరా తీస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు . కారులో ఇరుక్కు పోయిన మృతదేహాలను ఎంతో శ్రమించి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు జాతీయ రహదారిపై అతివేగం వల్ల నియంత్రణ కోల్పోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందా లేక డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం కారణమా...అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

**హెూం మంత్రి , గంటా శ్రీనివాసరావులు దిగ్భ్రాంతి...!**

గండిగుండం రోడ్డు ప్రమాదంపై హోం మంత్రి అనిత, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో నలుగురు మృతిచెందడం బాధాకరమన్నారు. ప్రమాదంపై విశాఖ జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్న హోం మంత్రి అనిత , మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రుడు చంద్రశేఖర్ కు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భోరోసా ఇచ్చారు.

# నిష్పక్షపాతంగా పీఆర్‌లో రాష్ట్రపతి ఉత్తర్వులు అమలు

## ఏపీ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సత్తిబాబు

**విశాఖపట్నం, జూలై 19, జయ జయహే :**

ఎలాంటి అపోహలకు తావు లేకుండా న్యాయబద్ధంగా అందరికీ రాష్ట్రపతి ఉత్తర్వుల అమలు చేస్తామని ఏపీ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ . సత్తిబాబు అన్నారు. ఆదివారం జెడ్పీ సమావేశ మందిరంలో ఏపీ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా శాఖ, ఏపీ పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రపతి ఉత్తర్వుల అమలుపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు ఎస్. సత్తిబాబు మాట్లాడుతూ రాష్ట్రపతి ఉత్తర్వుల అమలు పూర్తిగా నిబంధనల ప్రకారమే జరుగుతుందన్నారు. ఉద్యోగులు ఎలాంటి అపోహలు లేదా అనుమానాలకు లోనుకావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. జాబితాల్లో ఎక్కడైనా పొరపాట్లు ఉంటే వాటిని గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయడానికి సంఘం తనవంతు కృషి చేస్తుందని హామీనిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామరాజు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సంఘం అందరి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. రాష్ట్రపతి ఉత్తర్వుల




అమలులో తలెత్తే సమస్యలను పరిష్కరించేందుకు సంఘం ఎల్లప్పుడూ ఉద్యోగులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ఉత్తర్వుల అమలుకు సంబంధించి ఉద్యోగులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, అమలు విధానం, నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే సీనియారిటీ జాబితాల్లో ఉన్న కొన్ని లోపాలను ఉద్యోగులు సంఘం దృష్టికి తీసుకురాగా, వాటిని సరిచేసేందుకు సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించి, ఉద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏపీ పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు మాట్లాడుతూ, నాలుగో తరగతి ఉద్యోగులందరూ నిర్ణీత గడువులోపు తమ ఆప్షన్ ఫారాలను జిల్లా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని, రాష్ట్రపతి ఉత్తర్వులపై పూర్తి అవగాహనతో ఆప్షన్ ఇవ్వాలని సూచించారు. ఈ అవగాహన సదస్సుకు ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు.

# అక్రమ మైనింగ్ తవ్వకాలపై కఠిన చర్యలు

## సమాచారం అందించడానికి కంట్రోల్ రూమ్ నంబర్ల ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్


**అనకాపల్లి, జూలై, 19, జయ జయహే**



జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలను, చట్టవిరుద్ధమైన మైనింగ్ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం అత్యంత కఠినమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా అక్రమార్కులను నిరోధించడానికి ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. జిల్లాలోని అన్ని నదులు, వాగులు, వంకలు మరియు ఇరిగేషన్ చెరువులను నీటి పారుదల శాఖ (ఇరిగేషన్) అధికారులు నిరంతరం నిశితంగా పర్యవేక్షించాలని కలెక్టర్ విజయ క్రిష్ణనఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధించాలని స్పష్టం చేశారు. కేవలం చట్టబద్ధమైన ముందస్తు అనుమతులు మరియు అవసరమైన అధికారిక పత్రాలు ఉన్న చోట మాత్రమే డి-సిల్టింగ్ (పూడికతీత) లేదా ఇసుక వెలికితీత పనులు జరగాలని పేర్కొన్నారు. ఎక్కడైనా అక్రమ మైనింగ్ లేదా ఇసుక రవాణా కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే, పౌరులు వెంటనే క్రింది హెల్ప్‌లైన్ నంబర్ల ద్వారా జిల్లా యంత్రాంగానికి ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఏడీ మైన్స్ ప్రత్యేక నెంబర్‌తో పాటు, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లను ఏర్పాటు చేశామన్నారు. 08924-225999, 08924-226599, 08924-222888 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. అక్రమ మైనింగ్ రహిత జిల్లాగా మార్చేందుకు పౌరులందరూ చురుగ్గా భాగస్వాములు కావాలని, వెంటనే సమాచారం అందించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# గుండె, కిడ్నీలపై ఎఫెక్ట్ చూపే హైబీపీ

## తగ్గేందుకు ఇలా చేయాల్సిందే



**గుండె సమస్యలు రావడానికి కారణాల్లో హైపర్ టెన్షన్ కూడా ఒకటి. అధిక రక్తపోటు కారణంగా గుండెపై ఎలాంటి ప్రభావం పడుతుంది. దీని వల్ల ఏయే సమస్యలొస్తాయి. వాటి నుంచి మనల్ని మనం ఎలా కాపాడుకోవాలో తెలుసుకోండి.**

**హైపర్ టెన్షన్ అంటే..**
శరీరంలోని రక్తం స్పీడ్‌గా ధమనుల గోడలవైపు వెళ్తే హైపర్ టెన్షన్ అంటారు. హైపర్ టెన్షన్ అనేది రక్తనాళాల్లో ఒత్తిడిని పెంచుతుంది. ఇది 140/90mmHg లేదా అంతకంటే ఎక్కువగా ఉంటుంది. బీపి రీడింగ్ 140 దాటినప్పుడు అది హైబీపి అని చెప్పొచ్చు. దీనికి వయసు, తీసుకునే ఫుడ్, ఆల్కహాల్ తీసుకోవడం, పొగాకు వాడకం వంటి కారణాలు ఉంటాయి.

**రక్తపోటు తగ్గాలంటే ఎలా ఫుడ్ తీసుకోవాలి**
హైపర్ టెన్షన్ అనేది కేవలం గుండె సమస్యేనా.. గుండె జబ్బులు రావడానికి కారణాల్లో హైపర్ టెన్షన్ ఓ కారణం. అదే విధంగా, కేవలం గుండెకే ప్రమాదం కాదు. కిడ్నీలు కూడా ఎపెక్ట్ అవుతాయి. దీనికి కారణాలు ఏంటంటే..

బాడీలోని లిక్విడ్స్, ఎలక్ట్రోలైట్స్‌ని బ్యాలెన్స్ చేయడం ద్వారా బీపిని కంట్రోల్ చేయడంలో కిడ్నీలు కీ రోల్ పోషిస్తాయి.
కిడ్నీలు సరిగా పరిచేయకపోతే హైబీపి పెరుగుతుంది.
మూత్రపిండాలకి రక్తాన్ని సరఫరా చేసే ధమనులు ఇరుగ్గా మారిని హైబీపి వస్తుంది.
కిడ్నీల సమస్యలకి హైబీపి కారణమవుతుంది.
దెబ్బతిన్న కిడ్నీలు రక్తాన్ని సరిగ్గా ఫిల్టర్ చేయలేవు. దీని వల్ల ద్రవం నిలుపుదల, రక్తపోటు పెరుగుతుంది.
హైపర్ టెన్షన్ కారణంగా కిడ్నీలపై ఎఫెక్ట్ అయితే ఈ లక్షణాలు ఉంటాయి..
కాళ్ళు, చీలమండలు, పాదాల్లో వాపు ఉంటుంది.
మూత్రపిండాల సమస్యల కారణంగా ద్రవాలు నిలుస్తాయి.



మూత్రంలో నురగ వస్తుంది.
రాత్రుళ్ళు ఎక్కువగా మూత్రం వస్తుంటుంది.
మూత్రం ఎర్రని రంగులో వస్తుంటుంది.
అలసట, బలహీనంగా ఉంటాయి.
సమస్య తగ్గేందుకు..
సమస్య తగ్గేందుకు..

**గుండె, కిడ్నీలని కాపాడుకునేందుకు ఏం చేయాలంటే..**
రెగ్యులర్‌గా చెకప్ చేయించుకోవాలి. బీపిని చెక్‌చేస్తుండాలి.
కిడ్నీలు వ్యర్థాలను ఫిల్టర్ చేసేందుకు పుష్కలంగా నీరు తాగాలి.
బ్యాలెన్స్‌డ్ డైట్.. తక్కువగ సోడియం తీసుకోవాలి, పండ్లు కూరగాయలు, హెూల్ గ్రెయిన్స్ ఎక్కువగా తీసుకోవాలి.
రెగ్యులర్‌గా వర్కౌట్ చేయాలి. హెల్దీ వెయిట్ మెంటెయిన్ చేయాలి.
ఆల్కహాల్, స్మోకింగ్‌ని తగ్గించాలి. ఈ రెండూ కూడా బీపి, కిడ్నీ సమస్యల్ని పెంచుతాయి.

**హైబీపి ఉంటే ఏం చేయాలి?**
ముందుగా సమస్య ఉందని గమనించినప్పుడు నెఫ్రాలజిస్ట్‌ని కలవండి.
ట్రీట్‌మెంట్ తీసుకుంటూ హెల్దీ డైట్, లైఫ్‌స్టైల్ చేంజెస్ చేయండి.
బీపిని చెక్ చేసుకోవాలి.
ఏ సమస్య ఉన్నా డాక్టర్‌కి తెలియజేయాలి.
సమస్యని తగ్గించుకునేందుకు డాక్టర్ ఇచ్చే సలహాలు తప్పకుండా పాటించాలి.
హైపర్ టెన్షన్ అనేది గుండె సమస్యలకంటే ప్రమాదకరం. దీని వల్ల కిడ్నీలు కూడా ఎఫెక్ట్ అవుతాయి. కాబట్టి, సమస్యని తగ్గించుకునేందుకు హెల్దీ డైట్ ఫాలో అవుతుంది. మంచి లైఫ్‌స్టైల్‌ని మెంటెయిన్ చేయాలి. కిడ్నీలను కూడా కాపాడుకునే ప్రయత్నం చేయండి.



# నల్ల మిరియాలతో ఈ సమస్యలన్నీ దూరం

**నల్ల మిరియాలు.. చూడ్డానికి చిన్నగా ఉండే ఈ మిరియాల్లో ఎన్నో అద్భుత గుణాలున్నాయి. అవేంటో తెలుసుకోండి.**
వర్షాకాలం వచ్చిందంటే చాలు ఎన్నో ఆరోగ్య సమస్యలొస్తాయి. వీటి నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే డైట్‌లో కొన్ని యాడ్ చేసుకోవాలి. వీటి వల్ల ఈ సీజన్‌లో వచ్చే సీజనల్ సమస్యల్ని దూరం చేసుకోవచ్చు. అందులో భాగంగా మిరియాలని యాడ్ చేసుకోవడం వల్ల ఏ లాభాలున్నాయో తెలుసుకోండి.

**జీర్ణక్రియ..**
వర్షాకాలంలో అజీర్ణం, ఉబ్బరం, కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలు సర్వసాధారణం. నల్ల మిరియాలు కడుపులో హైడ్రోకోరిక్ యాసిడ్ స్రావాన్ని పెంచి జీర్ణక్రియని ప్రోత్సహిస్తుంది. ఇది ఆహారాన్ని విచ్ఛిన్నం చేసి పోషకాల శోషణని పెంచుతుంది. అదనంగా, నల్ల మిరియాలు కార్మినేటివ్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి ఆపానవాయువుని తగ్గిస్తుంది. ప్రేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.

**ఇన్ఫెక్షన్స్ నుండి రక్షణగా..**
వర్షాకాలంలో బ్యాక్టీరియా, వైరస్‌ల కారణంగా ఇన్ఫెక్షన్స్ సోకుతాయి. నల్ల మిరియాలు తీసుకుంటే యాంటీ మైక్రోబయల్ లక్షణాలు కలిగి ఉంటాయి. ఇవి వివిధ వ్యాధికారక కారకాల పెరుగుదలని నిరోధించగలవు. ఇది సహజ యాంటీ బయాటిక్‌గా పనిచేస్తుంది. హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలని నివారిస్తుంది. ఇన్ఫెక్షన్స్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నల్ల మిరియాల కారణంగా సూక్ష్మజీవుల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు.

**పోషకాల శోషణని..**
మనం శరీరంలో పోషకాల జీవ లభ్యతని పెంపొందించడంలో నల్ల మిరియాలు కీ రోల్ పోషిస్తుంది. ఇది పైపెరిన్ అనే సమ్మేళనాలని కలిగి ఉంటుంది. ఇది విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్ వంటి వివిధ పోషకాల శోషణని మెరుగుపరుస్తుంది. మీ భోజనంలో నల్ల మిరియాలని యాడ్ చేయడం వల్ల మన ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను సమర్థవంతంగా గ్రహించేలా చేస్తుంది.

**జలుబు, జ్వరం..**
వర్షాకాలం వచ్చిందంటే చాలా మందికి జలుబు, జ్వరంతో బాధపడతారు. మిరియాలు తీసుకుంటే వీటన్నింటి నుంచి రిలీఫ్ ఉంటుంది. నల్ల మిరియాలను డైట్‌లో చేయడం, గోరువెచ్చని నీటిలో మిరియాల పొడి కలిపి తీసుకుంటే వీటి వల్ల రిలాక్సేషన్ ఉంటుంది.

**ఇమ్యూనిటీ..**
బ్లాక్ పెప్పర్‌లో రిచ్ యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ సిలు ఉంటాయి. ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తాయి. వర్షాకాలంలో వీటిని తీసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి. ఇది ఇమ్యూనిటిని బలంగా చేసి భయంకర ఆరోగ్య సమస్యల కారణంగా మనం బాధపడకుండా మనల్ని బలంగా చేస్తాయి.

**కీళ్ళ నొప్పులు..**
వర్షాకాలంలో కీళ్ళనొప్పులు, వాపులు వంటి వాపు సంబంధిత సమస్యలు తగ్గుతాయి. నల్ల మిరియాలని తీసుకుంటే శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. ఇందులో పైపెరిన్ మంటను తగ్గించి, నొప్పిని తగ్గిస్తుంది. మీ ఆహారంలో నల్ల మిరియాలని చేర్చితే మంటని ఎదర్కోవడంలో, కీళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

# బరువు తగ్గాలంటే ఈ డైట్ ఫాలో అవ్వండి



ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్.. ఈ మధ్యకాలంలో బరువు తగ్గడానికి ఫుల్ పాపులర్ అయిన డైట్. దీనిని ఫాలో అవ్వడం వల్ల చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. అలానే నెగెటీవ్ ఎఫెక్ట్స్ కూడా ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి.
ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ విషయానికొస్తే ఏమి తినాలనే విషయంపై ఎలాంటి పరిమితులు తినాలి.. కానీ, ఎలా తినాలి, ఏ టైమ్‌లో తినాలనేదే ముఖ్యం. ఎక్కువగా షుగర్, ఉప్పు, ఫ్యాట్ ఫుడ్స్ తగ్గించాలి. పోషకాహారం తీసుకోవాలి.

**ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్..**
ఈ ఫాస్టింగ్ టైమ్‌లో మీరు కడుపు నిండే వరకూ తినొచ్చు. అదే విధంగా, ఈ ఆహారాన్ని తినే టైమింగ్స్ డిఫరెంట్‌గా ఉంటాయి. సాధారణంగా, 3 టైమింగ్స్ ఉంటాయి. అవేంటంటే..

**ప్రీ డయాబెటిక్ ఎందుకొస్తుంది..**
ఫాస్టింగ్ టైమింగ్స్.. 16/8 టైమింగ్.. రోజులోని 24 గంటల్లో మీకు వీలైన ఏవైనా 8 గంటలను సెలక్ట్ చేసుకోవాలి. ఆ ఎనిమిది గంటల్లో మీరు మీ రోజువారీ కేలరీల అవసరాల్లో మధ్యస్థంగా తినొచ్చు.

**టైమింగ్స్..**
ఆ ఎనిమిది గంటలు ఉదయం 7 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకూ, ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకూ, రాత్రి 8 నుండి తెల్లవారుజామున 2 గంటల వరకూ ఇలా ఎప్పుడైనా మీకు వీలైనట్లుగా ఫాలో అవ్వొచ్చు.
5 : 2 సార్లు వారానికి ఐదురోజులు మీరు ఈ ఫాస్టింగ్ ఫాలో అవ్వొచ్చు. కానీ, 500 నుంచి 600 కేలరీలు మాత్రమే రెండు రోజులు మాత్రమే తీసుకోవాలి.
ఈట్ స్టాప్ ఈట్ మెథడ్ .. వారానికి ఒకటి లేదా రెండు రోజులు ఏం తినొద్దు. వీలైతే 24 గంటలు ఫాస్టింగ్ ఉండాలి.

**గుండె ఆరోగ్యం..**
ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ చేయడం వల్ల రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలు, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలు తగ్గి గుండె జబ్బులు కూడా తగ్గుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

**టైప్ 2 డయాబెటిస్..**
ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్‌తో టైప్ 2 డయాబెటిస్ తగ్గుతుంది.
దీని వల్ల గుండె ఆరోగ్యం మెరుగవుతుంది
బ్రెయిన్ హెల్దీగా మారి శరీరానికి, మనస్సుకి తగిన విశ్రాంతి దొరుకుతుంది.
మానసిక ఆరోగ్యాన్ని, బ్రెయిన్ హెల్త్‌ని కాపాడుతుంది.
ఈ ఫాస్టింగ్ ఫాలో అయ్యే వరకూ క్యాన్సర్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

**బరువు తగ్గడం..**
ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ ఫాలో అయ్యేటప్పుడు ఇది హార్డ్ కార్బోహైడ్రేట్స్‌ని విచ్ఛిన్నం చేస్తుంది. వాటిని గ్లూకోజ్‌గా మారుస్తుంది. శరీరం శక్తి కోసం ఉపయోగిస్తుంది. కాబట్టి, తక్కువ కేలరీలు తీసుకుంటే చాలు. కేలరీలు తగ్గినప్పుడు, శరీరంలోని గ్లూకోజ్ శక్తిగా మారుతుంది. దీని వల్ల శరీరంలోని అనవసర కొవ్వులు కరిగి బరువు తగ్గుతారు.

**నెగెటీవ్ ఎఫెక్ట్స్..**
ఈ డైట్ ఫాలో అయినప్పుడు మొదలుపెట్టినప్పుడు కొన్ని సమస్యలు ఉంటాయి. అవి..
ఆకలి
ఎక్కువగా తినాలనిపించడం
తలనొప్పిజి
అజీర్ణం
మూడ్ స్వింగ్స్
శక్తి తగ్గడం
అలసట
నోటి దుర్వాసన
నిద్ర సమస్యలు
డీహైడ్రేషన్‌జి
పోషకాహార లోపాలు

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com